

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
గురువారం 11-12-2025


## ఎన్నికల సిబ్బంది నిబంధనలు పాటిస్తు విధులు నిర్వహించాలి

- వివాదాలు లేకుండా సజావుగా ఎన్నికలు నిర్వహించుకోవాలి
- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

ముత్తారం డిసెంబర్,10 (ప్రజా జ్యోతి): పంచాయతీ ఎన్నికల్లో నిబంధనల ప్రకారం ఎన్నికల సిబ్బంది తమ విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మొదటి విడత పోలింగ్ జరిగే సందర్భంలో ముత్తారం మండలాల లోని డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, మొదటి విడత పంచాయతీ ఎన్నికలు డిసెంబర్ 11 న జరుగుతున్నాయని, ఎన్నికల సిబ్బంది శిక్షణ కార్యక్రమాల్లో చెప్పిన విధంగా నిబంధనలు పాటిస్తూ తమ విధులను కట్టుదిట్టంగా నిర్వహించాలని, ఎక్కడ ఎటువంటి అలసత్వం జరగడానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. నిబంధనలు పాటిస్తూ,ఎక్కడ ఎటువంటి వివాదాలు లేకుండా సజావుగా ఎన్నికలు జరిగేలా చూడాలని,ఎలాంటి లోటుపాట్లు, గందరగోళానికి తావులేకుండా సిబ్బందికి పోలింగ్ సామాగ్రిని పక్కాగా అందించాలని, చెక్ లిస్టు ఆధారంగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామాగ్రి అందినదా, లేదా అన్నది జాగ్రత్తగా పరిశీలించుకోవాలని అన్నారు.

మిగతా 5లో...

# గ్రామ పోరుకు.. సర్వం సిద్ధం

- పోలింగ్ కేంద్రాలకు చేరిన ఎన్నికల సామాగ్రి





గంగాధర డిసెంబర్ 10: (ప్రజా జ్యోతి): మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు డిసెంబర్ 11 న ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 1 వరకు పోలింగ్ జరగనుంది. దీంతో బుధవారం గంగాధర మండల ప్రజా పరిషత్ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డిస్ట్రిబ్యూషన్ %డ% రిసెప్షన్ కార్యక్రమం ఏర్పాటు చేశారు. మొత్తం మండలంలో 296 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. మండలంలో 33 గ్రామ పంచాయతీలు, 296 వార్డు ఉన్నాయి. మొత్తం మండలంలో ఓటర్లు 44,163 ఉండగా, దీనిలో పురుషులు 21,395, మహిళలు 22,766, ఇతరులు 02 ఉన్నారు. ఎన్నికల సిబ్బంది సామాగ్రిని పోలింగ్ కేంద్రాలకు తరలించారు.

## మొదటి విడత పంచాయతీ ఎన్నికలకు పటిష్ట భద్రత

### 782 మంది పోలీసులతో పటిష్ట బందోబస్తు



కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 10 (ప్రజాజ్యోతి): కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నేడు జరగనున్న మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికలకు పోలీస్ యంత్రాంగం పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేసింది. ఎన్నికలు ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా జరిగేలా చూసేందుకు సమగ్ర బందోబస్తు ప్రణాళికను అమలు చేస్తున్నట్లు పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం తెలిపారు.

మిగతా 5లో...

# బెస్ట్ సోషల్ సర్వీస్ అండ్ సైకాలజిస్ట్ అవార్డ్ ను అందుకున్న ప్రముఖ సైకాలజిస్ట్ పున్నంచందర్

**సిరిసిల్ల టౌన్ డిసెంబర్ 10(ప్రజాజ్యోతి):** ప్రపంచ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ లోని తెలంగాణ సారస్వత పరిషత్తు లో సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో జరిగిన డాక్టర్ ఏ. పి . జె. అబ్దుల్ కలాం గ్లోబల్ ఐకాన్ అవార్డుల ప్రధానోత్సవంలో రాజన్న సిరిసిల్ల జిల్లా నుండి గత 15 సంవత్సరాలుగా సైకాలజిస్ట్ గా ప్రజలకు విశేష సేవలు అందిస్తున్న ప్రముఖ సైకాలజిస్ట్ పున్నంచందర్ కనుకుంట్లకు బెస్ట్ సోషల్ సర్వీస్ అండ్ సైకాలజస్ట్ అవార్డ్ ను అందుకున్నారు.హెల్పింగ్ హార్ట్స్ వెల్ఫేర్ సొసైటీ, స్వచ్ఛంద సంస్థ ద్వారా ప్రజలకు విశిష్ట సేవలు అందిస్తున్న అల్వాల ఈశ్వర్ , హ్యూమన్ రైట్స్ కౌన్సెల్ రాజన్న సిరిసిల్ల జిల్లా వైస్ చైర్మన్ మెడికల్ అండ్ హెల్త్ విభాగంలో సేవలు అందిస్తున్న గడ్డం దినకర్ లకు ఉత్తమ సామాజిక సేవ అవార్డులు అందుకున్నారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జాతీయ అధ్యక్షుడు కొప్పుల విజయ్ కుమార్, జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ హనుమా గౌడ్ లు



హాజరై మాట్లాడినారు. మానవ హక్కుల రక్షణ కోసం అందరూ కృషి చేయాలని పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా రాష్ట్ర హ్యూమన్ రైట్స్ కౌన్సెల్ కన్వీనర్ గాజుల వేణు కుమార్, రాష్ట్ర విమెన్ వింగ్ డైరెక్టర్ గజ్జెల కరుణ లు అవార్డీ లను అభినందించారు.

# ఒకే రోజు 6 లక్షల విలువ గల రెండు రోజుల ఎల్వోసి మంజూరు చేపించిన రాష్ట్ర ప్రభుత్వ విప్

**వేములవాడ డిసెంబర్ 10: ప్రజాజ్యోతిః** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండలం చిర్లవంచ గ్రామానికి చెందిన బొంగిని అభిలాష్ కు అనారోగ్య సమస్యల వలన అత్యవసర చికిత్స అవసరం ఉన్నదని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కి తెలియజేయగానే తక్షణమే స్పందించి నిమ్స్ ఆసుపత్రిలోని వైద్య సిబ్బందితో



చర్చలుజరిపి ప్రత్యేకమైన చికిత్స అందించవలసిందిగా ఆదేశిస్తూ మరియు ప్రభుత్వంనుండి 3 లక్షల 50 వేల,వేములవాడ పట్టణానికి చెందిన వేద శ్రీ కు 2 లక్షల 50 వేలు ఆర్థిక సహాయంగా వెంటనే వైద్య ఖర్చులకుడబ్బులు మంజూరు చేపించారు ఎల్ఓసి మంజూరు చేపించడం పట్ల బాధిత కుటుంబ సభ్యుల హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# 42 బిసి రిజర్వేషన్ 9 షెడ్యూల్లో చేర్చాలి

## న్యూఢిల్లీ జంతర్ మంతర్ వద్ద పెద్ద ఎత్తున బి సీ ల నిరసన కార్యక్రమం



**కరీంనగర్ టౌన్ డిసెంబర్ 10 (ప్రజాజ్యోతి):** తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42% రిజర్వేషన్లను చట్టబద్ధంగా అమలు చేయాలనే డిమాండ్‌తో న్యూఢిల్లీ జంతర్మంతర్ వద్ద నిరసన కార్యక్రమం తెలియజేయడం, జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లం లింగమూర్తి మాట్లాడుతూదేశ జనాభాలో సుమారు 63% బీసీలు ఉన్నప్పటికీ, విద్య, ఉద్యోగాలు, రాజకీయాల్లో తగిన ప్రాతినిధ్యం లేకుండా బీసీ సమాజం నిర్లక్ష్యానికి గురవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.బీసీలకు 42% రిజర్వేషన్ను పార్లమెంట్‌లో ప్రవేశపెట్టి చట్టబద్ధత ఇవ్వాలి.– స్థానిక సంస్థలలో 50% బీసీ రిజర్వేషన్‌ను వెంటనే అమలు చేయాలి.– విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాలలో బీసీలకు తగిన ప్రాతినిధ్యం కల్పించాలి.– కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో బ్యాక్‌లాగ్ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలి.–బీసీ విద్యార్థులకు ఉన్నత విద్యలో 50% రిజర్వేషన్ అమలు చేయాలి.– బీసీ విద్యార్థులకు 10కే ర్యాంక్ కాప్ తొలగించి 100% ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వాలి.– బీసీ స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌లను కాలయాపన లేకుండా వెంటనే చెల్లించాలి.– బీసీలకు సంబంధించిన అన్ని సంక్షేమ పథకాలను పూర్తి స్థాయిలో అమలు చేయాలి.బీసీ సమాజానికి న్యాయం జరిగే వరకు ఉద్యమం ఆగదని,బీసీల రాజకీయ, సామాజిక, ఆర్థిక హక్కుల కోసంతెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ముందుండి పోరాడుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ఆది మల్లేశం పటేల్, తెలంగాణ బిసి విద్యార్థి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పెంట అజయ్ పటేల్, తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి సుంకరి పోతరాజు, తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి తౌటం సత్యం, కరీంనగర్ బిసి యువజన సంఘం జిల్లా అధ్యక్షులు నర్సింగ్ రోజు శ్రీనివాస్, కరీంనగర్ బిసి మహిళ సంక్షేమ సంఘం అధ్యక్షురాలు స్వరూప తదితరులు పాల్గొన్నారు.

# శాంతియుత ఎన్నికలే లక్ష్యం

## పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి



**పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), డిసెంబర్ 8:** శాంతియుత ఎన్నికలే లక్ష్యంగా పోలీసు సిబ్బంది పనిచేయాలని పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి సూచించారు. మొదటి విడత స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో బుధవారం మంథని డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నందు అధికారులకు, సిబ్బందికి ఎన్నికల విధులపై సమగ్ర సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ....పోలింగ్ బూతుల్లో భద్రత, రూట్ మొబైల్ టీంలు, రూట్ ఇన్చార్జ్ లు, క్యూ.ఆర్.టీ, స్ట్రైకింగ్ ఫోర్స్ మరియు స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ అన్ని రకాల ప్రత్యేక బృందాలు చేపట్టాల్సిన పనులు, నివారించాల్సిన అంశాలను స్పష్టంగా వివరించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలను కఠినంగా పర్యవేక్షించి వెంటనే చర్యలు తీసుకోవాలి. అభ్యర్థులు, ఏజెంట్లు, రాజకీయ కార్యకర్తల ఒత్తిడి లేదా ప్రలోభాలకు లోనుకాకుండా పూర్తి నిష్పక్షపాతంగా విధులు నిర్వహించాలి. పోలింగ్ స్టేషన్ల వద్ద అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలు, మద్యం, డబ్బు, ఉచితాలు పంపిణీ వంటి అక్రమాలపై నిఘా పెట్టాలని, ప్రతి ఓటరు స్వేచ్ఛగా ఎలాంటి భయం లేకుండా ఓటు వేయగల వాతావరణాన్ని కల్పించాలి. చిన్న గొడవలనైనా నిర్లక్ష్యం చేయకుండా వెంటనే పరిష్కరించి, శాంతి భద్రతలకు భంగం కలగకుండా చూడాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, సీఐ బి. రాజు, ఇన్స్పెక్టర్లు, ఎస్ ఐ లు,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఎల్లారెడ్డిపేట అశ్విని హాస్పిటల్ వ్యవస్థాపక వైద్యులు



డాక్టర్ జి సత్యనారాయణ స్వామి మాతృమూర్తి ఇటీవలే మరణించారు. బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షులు సిరిసిల్ల శాసనసభ్యులు కల్వకుంట్ల తారక రామారావు బుధవారం డాక్టర్ జి సత్యనారాయణ స్వామి, డాక్టర్ జి అభినయ్ లను మండల కేంద్రం లోని వారి స్వగృహంలో బిఆర్ఎస్ నాయకులతో కలిసి పరామర్శించారు.

# కేటీఆర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన బార్ అధ్యక్షుడు గుడిసె సదానందం

**వేములవాడ డిసెంబర్10 ప్రజాజ్యోతి** ః భారత రాష్ట్ర సమితి, (బిఆర్ఎస్) పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్)ను బుధవారం రాజన్న సిరిసిల్ల పార్టీ కార్యాలయంలో లో వేములవాడ కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కేటీఆర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా నియామకం కావడం పట్ల సదానందం కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వేములవాడ బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు, పిఎసిఎస్ చైర్మన్ ఏనుగు తిరుపతిరెడ్డి ఉన్నారు.



## సమస్యలను పరిష్కరించాలని ఎంఈఓ కి వినతి



**జమ్మికుంట, డిసెంబర్10( ప్రజాజ్యోతి ):** జమ్మికుంట పట్టణంలోని ప్రైవేట్ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ అండ్ లెక్చరర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రహమాన్, మారబోయిన అంజిబాబు జమ్మికుంట మండల విద్యాధికారి హేమలతకి సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు.. కొద్దిపాటి జీతంతో పని చేస్తున్నప్పటికీ టీచర్స్ కి 8 గంటల పని కంటే ఎక్కువ చెపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనేక పాఠశాలల్లో ఉద్యోగ భద్రత లేకుండా ఏ సమయంలోనైనా తొలగించే పరిస్థితులు నెలకొన్నాయని అన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన విధంగా పిఫ్, ఈఎస్ఐ బెనిఫిట్ అందరికి లేదని, సాధారణ సెలవులు కల్పించాలని, ప్రభుత్వ సెలవు దినాలలో అదనంగా పని చేసినట్లయితే జీతం యాజమాన్యం చెల్లించాలని కోరారు. ఉపాధ్యాయురాలకు ప్రతి పాఠశాలలో వెయిటింగ్ హాల్ ఏర్పాటు చేయాలని కోరారు. మహిళ టీచర్స్ కి కనీసం క్లాస్ లో కూర్చోకుండా చేస్తున్నారని, వరుసగా 9గంటలు కూర్చోకుండా ఇబ్బందులకు గురిచేస్తురాని, నిబంధనల ప్రకారం ఖచ్చితంగా అమలు చేయాలని ఎంఈఓ ని కోరారు.. వినతిపత్రాన్ని స్వీకరించిన ఎంఈఓ సమస్యలను పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని ఆమె హామీ ఇచ్చారు.

## సమద్ నవాబ్ అంత్యక్రియల్లో పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు





**కరీంనగర్ టౌన్, డిసెంబర్10( ప్రజాజ్యోతి):** కరీంనగర్ జిల్లా కేంద్రంలో పలు కుటుంబాలను మంత్రి శ్రీధర్ బాబు, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, మాజీ మంత్రి జీవన్ రెడ్డితో కలిసి పరామర్శించారు.కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత జిల్లా వక్ఫ్ బోర్డు ప్రొటెక్షన్ అండ్ డెవలప్మెంట్ కమిటీ చైర్మన్ అబ్దుల్ సమద్ నవాబ్ హైదరాబాద్లో చికిత్స పొందుతూ మృతి చెందారు.సమద్ నవాబ్ అంత్యక్రియల్లో మంత్రి శ్రీధర్ బాబు పాల్గొని కుటుంబ సభ్యులను పరామర్శించారు. సమద్ నవాబ్ చేసిన సేవలను కొనియాడారు.. కరీంనగర్ లోని మాజీ కార్పొరేటర్ మెండి చంద్రశేఖర్ తండ్రి మెండి శంకరయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా ఆయన కుటుంబ సభ్యులను మంత్రి శ్రీధర్ బాబు, మాజీ మంత్రి జీవన్ రెడ్డి,సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పరామర్శించారు. అనంతరం కాంగ్రెస్ మహిళా నేత అవాలా సరోజమ్మ ఇటీవల మరణించగా ఆమె కుటుంబ సభ్యులను శ్రీధర్ బాబు పరామర్శించి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## మొదటి విడత పోలింగ్ కు కట్టుదిట్టమైన భద్రత:జిల్లా ఎస్పీ

**గ్రామ పంచాయతీ మొదటి విడత పోలింగ్ సందర్భంగా**

**కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేశామని జిల్లా ఎస్పీ మహేష్ బి.గీతే తెలిపారు**





**కొనరావుపేట: డిసెంబర్.10(ప్రజా జ్యోతి):** మొదటి విడత గ్రామ పంచాయితీ ఎన్నికలు జరుగు మండలాలలో ఎన్నికలు పురస్కరించుకొని బందోబస్త్ కు వచ్చిన పోలీస్ సిబ్బందికి ఆయా పోలీస్ స్టేషన్లలో ఎన్నికల విధులపై అవగాహనకల్పించారు. ఈసందర్భంగాఎస్పీమాట్లాడుతూ..పోలింగ్ జరుగు సమయంలో,ఓట్ల లెక్కింపు సమయంలో పోలీస్ అధికారులు,సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని,ఓట్ల లెక్కింపు సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు భద్రత చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికలను విజయవంతంగా నిర్వహించడంలో ప్రతి పోలీస్ అధికారి సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్నికల సమయంలో రూట్ మొబైల్ పోలీస్ అధికారులు నిరంతరం పెట్రోలింగ్ నిర్వహిస్తూ,పోలింగ్ కేంద్రాలు,ఇతర ప్రాంతాల్లో గుంపులుగా లేకుండా జాగ్రత్తపడాలన్నారు. ఏదైన సమస్య తలెత్తినప్పుడు సంబంధిత అధికారులను సమచారం అందించాలన్నారు. ఎస్పీ వెంట పోలీస్ అధికారులు,సిబ్బంది

## తాడిచెట్టు పైనుండి పడి గీత కార్మికుడికి తీవ్ర గాయాలు

**బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలన్న గౌడ సంఘం నాయకులు**

**చిగురుమామిడి డిసెంబర్ 10 (ప్రజా జ్యోతి):** మండలంలోని కొండాపూర్ గ్రామానికి చెందిన బుర్ర కళ్యాణ్ గౌడ్ అనే గీత కార్మికుడు తన వృత్తిలో భాగంగా బుధవారం సాయంత్రం తాడిచెట్టు ఎక్కి కళ్ళు దించుకొని దిగి వస్తుండగా ప్రమాదవశాత్తు మోకుజారి కింద పడడంతో తీవ్ర గాయాలు అయ్యాయి. తీవ్ర గాయాలతో ఇబ్బందులు పడుతున్న కళ్యాణ్ ను అక్కడే ఉన్న తోటి గీత కార్మికులు గమనించి హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స



పొందుతున్న బాధితుడిని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని గౌడ సంఘం జిల్లా నాయకులు మార్క రాజ్ కుమార్ గౌడ్,గౌడ సంఘం అధ్యక్షుడు బుర్ర తిరుపతి గౌడ్,గుడాల సంపత్,గుడాల కుమార్ స్వామి,బుర్ర రవి,బుర్ర సదానందం,నారగోని శ్రీనివాస్, పైడిపల్లి కుమార్,గుడాల కుమారస్వామిలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## ఓగులాపూర్ లో గెలుపు దిశగా దూసుకెళ్తున్న బ్యాట్ గుర్తు

**- కోమటిరెడ్డి కవిత శ్రీనివాస్ రెడ్డి ప్రచారానికి జనం నీరాజనం**

**- ఎవరికి ఆపద వచ్చిన పెద్ద కొడుకు లెక్క వెంట ఉంటాం**



**చిగురుమామిడి డిసెంబర్ 10 (ప్రజా జ్యోతి):** నిత్యం ప్రజల్లో ఉండి గ్రామాభివృద్ధి కోసం కృషి చేస్తూ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా,గ్రామంలో ఎవ్వరికీ ఆపద వచ్చిన పెద్ద కొడుకు లెక్క వెంట ఉండి పరిష్కారానికి కృషి చేస్తున్న తమ బ్యాట్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓగులాపూర్ సర్పంచ్ అభ్యర్థి కోమటిరెడ్డి కవితా శ్రీనివాస్ రెడ్డి జోరుగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఓగులాపూర్ గ్రామంలో బ్యాట్ గుర్తు అన్ని వర్గాల ప్రజల మద్దతుతో గెలుపు దిశగా దూసుకెళ్తుంది. దశాబ్దాల కాలంగా ఒగులాపూర్ గ్రామ ప్రజల వెంట ఉంటూ ఎన్నో సేవలందిస్తున్న కోమటిరెడ్డి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉండి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని ప్రజలు చెబుతున్నారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఆశీస్సులతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని,ప్రజలందరి సహకారంతో సమస్యలను పరిష్కరించేందుకు ముందుంటామని చెప్పారు. గ్రామంలో ఏ వార్డుకు వెళ్లిన కోమటిరెడ్డి కవిత శ్రీనివాస్ రెడ్డిలకు జనం నీరాజనం పలుకుతున్నారు. బ్యాట్ గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించి గెలిపించాలని ప్రజలను కోరుతున్నారు. కోమటిరెడ్డి కవిత శ్రీనివాస్ రెడ్డి ప్యానల్ వార్డు సభ్యులందరినీ అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోమటిరెడ్డి ముత్యంరెడ్డి,ఎంద్ర అంజయ్య,కోమటిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,ఇల్లందులో వేంకటాచారి,ఎంద్ర శ్రీనివాస్,జెల్లా శంకర్,తాటిపల్లి వినయ్ కుమార్,బోయిని లింగం,బూడిద శేఖర్,జెల్లా శ్రీనివాస్,దొడ్ల రాజు,గుంటి సతీష్,సురుగురి ప్రదీప్ రెడ్డి,గుంటి హరీష్,బాణాల రమణారెడ్డి,తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నవాబుపేట గ్రామ అభివృద్ధి,ప్రజల సంక్షేమమే మాధ్యేయం

**- బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి పిల్లి అంజలి వేణు**

**- ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి**

**చిగురుమామిడి డిసెంబర్ 10 (ప్రజా జ్యోతి):** నవాబుపేట గ్రామ అభివృద్ధి,ప్రజా సేవ,ప్రజా సంక్షేమమే తన ప్రధాన లక్ష్యంగా బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా తన ఉంగరం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పిల్లి అంజలి వేణు కోరారు.నవాబుపేట గ్రామంలో ఉంగరం గుర్తు అభ్యర్థి అంజలి వేణు గెలుపు దిశగా ప్రచారంలో దూసుకుపోతున్నారు.గ్రామ ప్రజలు,ఓటర్లు ఆదరించి ఆశీర్వదించి ఉంగరం గుర్తుకు ఓటు వేసి సర్పంచ్ గా గెలిపిస్తే ప్రజల రుణం తీర్చుకుంటానని చెప్పారు.గ్రామలోని అన్ని వర్గాల ప్రజలతో స్నేహపూర్వకంగా ఉంటూ ఆత్మబంధువుగా అంజలి నిలుస్తున్నారు.చదువుకున్న యువతి సర్పంచ్ అభ్యర్థిగా రావడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.గడపగడపకు ప్రచారంలో అంజలికి ప్రజల నుండి




అనూహ్య స్పందన లభిస్తుంది.ఈ ప్రచారంలో నాయకులు దేవసాని కిరణ్ కుమార్ రెడ్డి,హనుమడ్ల సత్యనారాయణ,కూతురు శరభద్దన్ రెడ్డి,మక్బుల్ పాషా,దోనపాటి కృష్ణారెడ్డి, పోతరవేణి రాజయ్య,మద్దెల రమేష్,కర్నాల శ్రీనివాస్,రమేష్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఒక్కసారి అవకాశం ఇవ్వండి గ్రామ అభివృద్దె లక్ష్యంగా పనిచేస్తా

**- ఆడబిడ్డ పుడితే బంగారు తల్లి పథకం ద్వారా రూ.5016అందజేస్తా**

**- ఐదేళ్లు కోతుల సమస్య లేకుండా చేస్తా**

**- బ్యాట్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్న సర్పంచ్ అభ్యర్థి కాటం సంపత్ రెడ్డి**




**చిగురుమామిడి డిసెంబర్ 10 (ప్రజా జ్యోతి):** ఒక్కసారి గ్రామ సర్పంచ్ గా అవకాశం ఇస్తే గ్రామ అభివృద్దె లక్ష్యంగా నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని లంబాడిపల్లి సర్పంచ్ అభ్యర్థి కాటం సంపత్ రెడ్డి ప్రజలను కోరారు.బుధవారం కాటం సంపత్ రెడ్డి లంబాడిపల్లె గ్రామ ప్రజలకు కొన్ని హామీలతో కూడిన మేనిఫెస్టోను విడుదల చేశారు.తనను సర్పంచ్ గా ప్రజలు ఎన్నుకుంటే ఐదు సంవత్సరాలపాటు కోతుల సమస్య లేకుండా చేస్తానని,చిగురుమామిడి నుండి లంబాడిపల్లె వరకు విద్యుత్ దీపాలు ఏర్పాటు చేస్తానని చెప్పారు.ఆడబిడ్డ పుడితే బంగారు తల్లి పథకం ద్వారా 5016రూపాయలను 21రోజులలోనే ఫిక్స్ డిపాజిట్ చేస్తానని చెప్పారు.అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు,అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్లు అందేటట్లు చొరవ తీసుకుంటానని చెప్పారు.గ్రామంలోనీ అన్ని కుల సంఘాలకు ప్రభుత్వం ద్వారా కమ్యూనిటీ హాల్ భవనాలను నిర్మించేందుకు కృషి చేస్తానని చెప్పారు.మహిళా సంఘం భవనం పూర్తి చేసి,ఎస్సీ, బీసీ కార్పొరేషన్ ద్వారా అర్హులైన యువకులకు ప్రత్యేక చొరవ తీసుకొని సబ్సిడీ లోన్లు ఇప్పిస్తానని చెప్పారు.చిగురుమామిడి చెరువు మతడి వద్ద దాహన సంస్కారాలను నిషేధించుటకు ప్రజలందరి సహకారంతో ప్రత్యేక చొరవ తీసుకొని కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి ఆ సమస్యను పూర్తిగా నివారించడానికి కృషి చేస్తానని చెప్పారు.విద్యావంతులకు నిరుద్యోగ యువతీ యువకులకు ప్రైవేట్ సెక్టార్ లో తనకున్న పరిచయాల ద్వారా ఉద్యోగాలు ఇప్పించేందుకు ప్రత్యేక చొరవ తీసుకుంటానన్నారు. ఎవరికి ఎలాంటి ఆపద వచ్చినా కరీంనగర్ హైదరాబాద్ లాంటి ప్రాంతాలకు ఉచితంగా తన వాహనములో తీసుకువెళ్లి వస్తానని చెప్పారు.ప్రజా సేవ చేయాలన్న మహోన్నత లక్ష్యంతో సర్పంచ్ అభ్యర్థిగా ప్రజల ముందుకు వస్తున్నానని బ్యాట్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని గ్రామ ప్రజలను సంపత్ రెడ్డి కోరారు. గడపగడపకు ప్రచారంలో భాగంగా ప్రజల వద్దకు వెళ్తే ప్రజల నుండి అనూహ్య స్పందన లభిస్తుందని సంతోషం వ్యక్తం చేశారు.అన్ని వర్గాల ప్రజల మద్దతుతో ముందుకు వెళు_న్నట్లు చెప్పారు.

# "కాంగ్రెస్ అభ్యర్థులు గెలిస్తే గ్రామాలకు నిజమైన అభివృద్ధి"

**- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), డిసెంబర్ 10:** జూలపల్లి మండలంలోని వడ్కాపూర్, వెంకట్రావుపల్లి, కుమ్మరికుంట గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులకు మద్దతుగా పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు బుధవారం భారీ ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ బ్యాలెట్ నమూనాలను చూపి కాంగ్రెస్ అభ్యర్థులకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ "కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులు గెలిస్తే గ్రామాలు నిజమైన అభివృద్ధి దిశగా దూసుకుపోతాయి. గత 10 ఏళ్ల బిఆర్ఎస్ పాలనలో ఈ గ్రామాల పరిస్థితి మారలేదు. రైతుల వరి కొనుగోళ్లలో కటింగ్ పేరుతో జరిగిన అన్యాయానికి బిఆర్ఎస్ ప్రభుత్వమే కారణం" అని తీవ్ర విమర్శలు గుప్పించారు.అలాగే ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న 6 గ్యారంటీలు, సంక్షేమ పథకాలతో ప్రజల్లో విశ్వాసం పెరిగిందని తెలిపారు.బిఆర్ఎస్ హయాంలో రేషన్ కార్డులు, డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు ఇవ్వలేక ప్రజలను మోసం చేసిందని గుర్తు చేశారు. ౧మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం, ఉచిత కరెంట్, పేదలకు సన్న వడ్లపై బోనస్,



కటింగ్ లేని వరి కొనుగోలు, రెండు లక్షల రుణమాఫీ, ఆరోగ్యశ్రీ పరిమితి పెంపు (10 లక్షలు), రేషన్ కార్డులు, ఇళ్ల పథకం సహా పలు ప్రయోజనాలు ఎమ్మెల్యే వివరించారు."రెండేళ్లలో ప్రజా ప్రభుత్వం గ్రామాల్లో అభివృద్ధి పనులకు నాంది పలికింది. ఈ వేగం కొనసాగాలంటే కాంగ్రెస్ అభ్యర్థులే గెలవాలి" అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మనో చైతన్యను సందర్శించిన సింగరేణి ఆర్జీ1జియం



**గోదావరిఖని , డిసెంబర్ 10(ప్రజా జ్యోతి):** సింగరేణి ఆర్జీ1జియం లలిత్ కుమార్ మానసిక వికలాంగుల వృత్తి శిక్షణ కేంద్రం మనో చైతన్యను సందర్శించారు.ఈ సందర్భంగా మనో చైతన్య వృత్తి శిక్షణ కేంద్ర నిర్వాహుకులు కృష్ణ కుమార్ ను పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కృష్ణ కుమార్ వృత్తి శిక్షణ కేంద్రంలో నెలకొల్పిన పరిశ్రమలను,విద్యార్థులు తయారు చేస్తున్న వాటి పై వివరించారు.అనంతరం జియం మాట్లాడుతూ వృత్తి శిక్షణ కేంద్రంలో మనో వైకల్యము కూడా మరిచి దివ్యాంగులైన పిల్లలు వారిలో దాగి ఉన్న ప్రతిభ పాఠవాలు మెరుగు పరుచుకోవడం అభినందనీయమన్నారు.వారిని సమాజంలో వివక్షకు గురికాకుండా అందరిలా సమాజంలో భాగం చేయాలని,వారికి అందరిలాగే వారికీ విద్య,ఉద్యోగ అవకాశాలు వృత్తి శిక్షణ కార్యక్రమాలు కల్పించినపుడు వారిలో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని తెలిపారు.ఈ విధమైన వాతావరణం కల్పించినపుడు వారి మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుందన్నారు.అనంతరం మనో చైతన్య వృత్తి శిక్షణ కేంద్రాన్ని నిర్వహిస్తూ మానసిక వికాలంగులతో తయారు చేస్తున్న స్వీట్ బాక్స్,బుక్స్ తయారీ,టి కప్స్ తయారు,అగరువత్తులు తయారు చేయడం,ఎన్వలఫ్ కవర్స్,ఫైల్స్, ఫ్యాడ్స్,పేపర్ బైండింగ్,చాక్ పీస్ ల తయారు చేయడం జియం సందర్శించారు.మాసిక వికలాంగుల పిల్లలను,కృష్ణ కుమార్ అభినందించారు. భవిష్యత్తులో సింగరేణి పూర్తీ సహాయ,సహకారం అందిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో యస్ ఓ టు జియం చంద్రశేఖర్,పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి,సీనియర్ పర్సనల్ మేనేజర్ హన్మంత రావు,మనోచైతన్య బోధనా సిబ్బంది పాల్గొన్నారు.

# చట్టాలపై అవగాహన సదస్సు

**కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 10( ప్రజాజ్యోతి):** మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా జిల్లా లీగల్ ఏడ్ డిఫెన్స్ కౌన్సిల్ తణుకు మహేష్ గారి ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ పాఠశాల (కుమార్ వాడి) లో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ తణుకు మహేష్ మాట్లాడుతూ ప్రతి మనిషికి రాజ్యాంగము హక్కులను ప్రసాదించిందని ఇలాంటి హక్కులను కాపాడుకోవడానికి చట్టాలు చేయబడ్డాయని కావున ప్రతి విద్యార్థి తన యొక్క హక్కులను కాపాడుకోవడం కోసం చట్టాలపై అవగాహన పెంచుకోవలసిన బాధ్యత ఉందని తెలిపారు,కష్టపడి చదువుకొని వివిధ రంగాలలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వివిధ చట్టాలపై అవగాహన కల్పించి ఎవరైనా అసభ్యంగా ప్రవర్తించిన తల్లిదండ్రులకు గాని ఉపాధ్యాయులకు గాని తెలియజేయాలని కోరారు, ఎటువంటి చట్టపరమైన సమస్య అయినా 15100 కు కాల్ చేసి న్యాయపరమైన సలహా పొందవచ్చు అని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



## నీటి సరఫరా పై అవగాహన



**గోదావరిఖని , డిసెంబర్ 10(ప్రజా జ్యోతి):**
నీటి సరఫరా నిర్వహణ పై రామగుండం కార్పొరేషన్ వార్డు అధికారులకు శారదా నగర్ ఉపరితల జలాశయ ఆవరణలో బుధవారం అవగాహన కల్పించారు.క్షేత్ర స్థాయిలో పని చేసే వార్డు అధికారులకు ప్రజల ఫిర్యాదులను పరిష్కరించడానికి నగర పాలక సంస్థ నీటి సరఫరా నిర్వహణ పై అవగాహన కల్పించవల్సిందిగా మగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె.అరుణ శ్రీ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.ఈ మేరకు నగరంలో రక్షిత మంచినీటి సరఫరా చేస్తున్న తీరును ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి వి.రామన్ వివరించారు.నగరంలోని 13 ఉపరితల జలశయాల ద్వారా సుమారు 40,500 నల్లా కనెక్షన్స్ కు నీటి సరఫరా జరుగుతుందని చెప్పారు.ఎల్లంపల్లి ప్రాజెక్ట్ నుండి మిషన్ భగీరథ ద్వారా మొర్మూర్ పంప్ హౌజ్,అక్కడి నుండి బి పవర్ హౌజ్ గ్రౌండ్ లెవెల్ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ కు ఆ తర్వాత గ్రావిటీ ద్వారా నగరంలోని ఎలివేటెడ్ లెవెల్ సర్వీస్ రిజర్వాయర్ లకు రక్షిత మంచినీరు సరఫరా అవుతున్న తీరును వివరించారు.నీటి శుద్దత ను పరీక్షించడానికి క్లోరిన్ టెస్ట్ చేయడంపై అవగాహన కల్పించారు.అమృత్ మిత్ర పథకం ద్వారా స్వశక్తి మహిళలకు కూడా క్లోరిన్ టెస్ట్ పై అవగాహన కల్పించి వారి సహకారంతో టెయిల్ ఎండ్ పాయింట్ లలో కూడా నీటి శుద్దతను ఎప్పటికప్పుడు పర్యవేక్షించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు.లీకేజీ మరమ్మత్తులను కూడా స్వశక్తి మహిళా సంఘాల ద్వారా చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు.రోజు వారీ కార్యకలాపాల్లో భాగంగా నీటి సరఫరా తీరును కూడా వార్డు అధికారులు క్రమం తప్పకుండా పర్యవేక్షిస్తూ ఏమైనా సమస్యలు గుర్తిస్తే సంబందిత లైన్ మెన్ తో పాటు ఇంజనీరింగ్ అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ సెక్రెటరీ ఉమా మహేశ్వర్ రావు,నీటి సరఫరా సూపర్ వైజర్ శశి కుమార్ పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ డి పార్టీలో చేరికలు

**గోదావరిఖని , డిసెంబర్ 10(ప్రజా జ్యోతి):**
రామగుండం నియోజకవర్గానికి చెందిన పలువురు కుల సంఘాల నాయకులు,మహిళలు పెద్ద ఎత్తున తెలంగాణ రక్షణ సమితి డెమొక్రటిక్ పార్టీ లో చేరారు.బుధవారం గోదావరిఖని పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశానికి పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోడేటి శంకర్ గౌడ్,పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈదునూరి నర్సింగ్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా శంకర్ గౌడ్ మాట్లాడుతూ రామగుండం నియోజకవర్గంలో పార్టీని బలోపేతమే దిశగా ముందుకు పోతూ మండల,గ్రామ స్థాయి వరకు వివిధ డివిజన్లలో పార్టీ,అనుబంధ సంఘాల కమిటీలు వేయనున్నట్లు తెలిపారు.నియోజకవర్గంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం పోరాడుతామని,నియోజకవర్గం లోని ఇతర కుల సంఘాలు,యువకులు,విద్యార్థులు,మేధావులు అన్ని వర్గాల ప్రజలు పార్టీలోకి రావాలని కోరారు.పార్టీలో చేరిన నాయకులకు రానున్న రామగుండం కార్పొరేషన్ స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని డివిజన్ల పార్టీ తరఫున అభ్యర్థులను నియమిస్తామని తెలిపారు.ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర మహిళా విభాగం నాయకురాలు తోడేటి స్వరూప,నాయకులు తాళ్ళపెల్లి శ్రీహరి గౌడ్,బాలసాని కొమురయ్య సరోజనతో పాటు పైస శ్రీకాంత్,పాలపర్తి నాగరాజు,పైస రంజిత్,జానకిరామ్,సింగపురం సుశీల,పద్మ,రత్నం,రాజు,మల్లయ్యతో పాటు 20 మంది నాయకులు చేరిన వారిలో ఉన్నారు.



## ఎన్నికల సిబ్బంది నిబంధనలు పాటిస్తు విధులు నిర్వహించాలి

**- వివాదాలు లేకుండా సజావుగా ఎన్నికలు నిర్వహించుకోవాలి**

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**ముత్తారం డిసెంబర్,10 (ప్రజా జ్యోతి):**
పంచాయతీ ఎన్నికల్లో నిబంధనల ప్రకారం ఎన్నికల సిబ్బంది తమ విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మొదటి విడత పోలింగ్ జరిగే సందర్భంలో ముత్తారం మండలాల లోని డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, మొదటి విడత పంచాయతీ ఎన్నికలు డిసెంబర్ 11 న జరుగుతున్నాయని, ఎన్నికల సిబ్బంది శిక్షణ కార్యక్రమాల్లో చెప్పిన విధంగా నిబంధనలు పాటిస్తూ తమ విధులను కట్టుదిట్టంగా నిర్వహించాలని, ఎక్కడ ఎటువంటి అలసత్వం జరగడానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. నిబంధనలు పాటిస్తూ,ఎక్కడ ఎటువంటి వివాదాలు లేకుండా సజావుగా ఎన్నికలు జరిగేలా చూడాలని,ఎలాంటి లోటుపాట్లు, గందరగోళానికి తావులేకుండా సిబ్బందికి పోలింగ్ సామాగ్రిని పక్కాగా అందించాలని, చెక్ లిస్టు ఆధారంగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామాగ్రి అందినదా, లేదా అన్నది జాగ్రత్తగా పరిశీలించుకోవాలని అన్నారు. పోలింగ్ సిబ్బందితో పాటు ఓటింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు నిర్వహించే పోలీసు సిబ్బందిని తరలించేందుకు సిద్ధంగా ఉంచిన వాహనాలను పరిశీలించి, సకాలంలో నిర్దేశిత పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది చేరుకునేలా పర్యవేక్షణ జరపాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్ సామాగ్రి, ప్రత్యేకించి బ్యాలెట్ పేపర్లు తరలించే సమయంలో తప్పనిసరిగా సాయుధ పోలీసులతో కూడిన బందోబస్తు ఉండాలని తెలిపారు.ఎన్నికల విధిని నిర్వహించే సిబ్బందికి గ్రామ పంచాయతీ అధికారులు, పంచాయతీ కార్యదర్శు లు, ఎంపిడిఓ లు అవసరమైన తాగునీటి వసతి, వైద్య శిబిరం, అల్పాహారం, భోజన వసతి, ఎలక్ట్రిసిటీ, వాహనాలు ఇతర అన్ని వసతులు కల్పించాలని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో నరేందర్, ఆర్డీవో ,సురేష్ తహసిల్దార్ మధుసూదన్ రెడ్డి ఎంపీడీవో సురేష్ , పోలింగ్ సిబ్బంది పాల్గొన్నారు..

## మొదటి విడత పంచాయతీ ఎన్నికలకు పటిష్ట భద్రత

**782 మంది పోలీసులతో పటిష్ట బందోబస్తు**



**కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 10 (ప్రజాజ్యోతి):**
కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నేడు జరగనున్న మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికలకు పోలీస్ యంత్రాంగం పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేసింది. ఎన్నికలు ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా జరిగేలా చూసేందుకు సమగ్ర బందోబస్తు ప్రణాళికను అమలు చేస్తున్నట్లు పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం తెలిపారు.?ఉన్నతాధికారులతో సమీక్ష అనంతరం, సీపీ గౌస్ ఆలం ఎన్నికల బందోబస్తు వివరాలను వెల్లడించారు. గంగాధర, చొప్పదండి, రామడుగు, కొత్తపల్లి, కరీంనగర్ రూరల్ అనే ఐదు మండలాల పరిధిలోని 92 గ్రామ పంచాయతీల్లోని మొత్తం 866 పోలింగ్ కేంద్రాల కోసం ఈ భద్రతను ఏర్పాటు చేశారు. **బలగాల మోహరింపు 782 మంది సిబ్బంది:**?మొదటి విడత ఎన్నికల బందోబస్తు కోసం దాదాపు 782 మంది పోలీసు సిబ్బందిని వినియోగిస్తున్నట్లు సీపీ ప్రకటించారు.?06 ఏసీపీలు,?19 ఇన్స్పెక్టర్లు,?40 ఎస్సైలు,?392 కానిస్టేబుళ్ళు, 34 హెడ్ కానిస్టేబుల్స్?47 స్పెషల్ యాక్షన్ టీమ్ పోలీసులు (రైట్ గేర్‌తో)?144 హెూంగార్డ్స్,?100 మంది బెటాలియన్ స్పెషల్ పోలీసులతో పటిష్ట భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.?ప్రతి పోలింగ్ స్టేషన్‌లో స్టాటిక్ పోలీసు పార్టీ, ప్రతి మార్గంలో (రూట్) రూట్ మొబైల్ పార్టీ పహారా ఉండేలా పటిష్ట ప్రణాళికను సిద్ధం చేశారు. **సమస్యాత్మక కేంద్రాలపై ప్రత్యేక దృష్టి:** సున్నిత/సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద భద్రతను మరింత పెంచారు. ఈ కేంద్రాల వద్ద అదనపు బలగాలను మోహరించడంతో పాటు, అవాంఛనీయ ఘటనలు జరగకుండా నివారించడానికి వెబ్ కాస్టింగ్ లేదా మైక్రో అబ్జర్వర్లను ఏర్పాటు చేశారు.?ఎన్నికలు జరిగే ప్రతి మండలానికి ఒక ఏసీపీ స్థాయి అధికారిని ఇన్‌చార్జిగా నియమించి, వారి అధీనంలో అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు వీలుగా స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్‌ను కేటాయించారు. (%దీచీూా%) లోని సెక్షన్ 163 కింద నిషేధాజ్ఞలను విధిస్తూ సీపీ ఉత్తర్వులు జారీ చేశారు.?సమాచారం వేగంగా చేరవేసేందుకు వీలుగా ఐదు మండలాల్లో అదనంగా రిపీటర్, బేస్ సెట్లను ఏర్పాటు చేసి వైర్ లెస్ కమ్యూనికేషన్‌ను సిద్ధంగా ఉంచారు. పోలింగ్ పూర్తయిన తర్వాత బ్యాలెట్ బాక్స్‌లను రిసీవింగ్ సెంటర్లకు తరలించే ప్రక్రియ కట్టుదిట్టమైన భద్రతల మధ్య, పోలీసుల నిరంతర నిఘాలో జరుగుతుందని సీపీ స్పష్టం చేశారు. ఎన్నికలు ప్రశాంతంగా, విజయవంతంగా ముగిసేందుకు ప్రజలు, రాజకీయ పార్టీల ప్రతినిధులు పోలీసు అధికారులకు పూర్తిగా సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## గ్రామ పోరుకు.. సర్వం సిద్ధం

**-పోలింగ్ కేంద్రాలకు చేరిన ఎన్నికల సామాగ్రి**







**గంగాధర డిసెంబర్ 10:(ప్రజా జ్యోతి):**
మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు డిసెంబర్ 11 న ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 1 వరకు పోలింగ్ జరగనుంది. దీంతో బుధవారం గంగాధర మండల ప్రజా పరిషత్ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డిస్ట్రిబ్యూషన్ %ఊ% రిసెప్షన్ కార్యక్రమం ఏర్పాటు చేశారు. మొత్తం మండలంలో 296 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. మండలంలో 33 గ్రామ పంచాయతీలు, 296 వార్డు ఉన్నాయి. మొత్తం మండలంలో ఓటర్లు 44,163 ఉండగా, దీనిలో పురుషులు 21,395, మహిళలు 22,766, ఇతరులు 02 ఉన్నారు. ఎన్నికల సిబ్బంది సామాగ్రిని పోలింగ్ కేంద్రాలకు తరలించారు.

# సమస్యతో ఉన్నవారికి ఎల్లవేళలా అందుబాటు

**-హెచ్ఆర్సీఐ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కొండల రాజేందర్ కుమార్**

**-అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా రామగుండంలో సమావేశం**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజాజ్యోతి), డిసెంబర్ 10:** సమస్యతో ఉన్న ప్రతి ఒక్కరికీ హెచ్ఆర్సీఐ తలుపులు ఎల్లప్పుడూ తెరిచే ఉంటాయని హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఫర్ ఇండియా (హెచ్ఆర్సీసీ) పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కొండల రాజేందర్ కుమార్ తెలిపారు. అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా రామగుండం అక్బర్ నగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన జిల్లా కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. హెచ్ఆర్సీఐ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు చెన్నుపాటి శ్రీకాంత్ ఆదేశాలు, జాతీయ అదనపు ప్రధాన కార్యదర్శి మాదాసి చారేంద్ర సూచనల మేరకు మానవ హక్కుల ప్రాధాన్యతపై ప్రత్యేకంగా చర్చించినట్లు రాజేందర్ కుమార్ పేర్కొన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఎన్నో వ్యయప్రయాసలతో భారత ప్రజలకు రాజ్యాంగాన్ని అందించినందున, అందులోని హక్కులను ప్రతి పౌరుడు పూర్తిగా వినియోగించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. "ప్రజలు ఏ



సమస్యతో వచ్చినా%ా% పరిష్కారం దొరికే వరకు మేమున్నాం. రాజ్యాంగ హక్కులను రక్షించడం మా బాధ్యత" అని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బొంకూరి కైలాసం, సిహెచ్ చంద్రకాంత్, జాగటి శాంతమ్మ, గుండవెల్లి లక్ష్మి, అబ్దుల్ సలీం, సిరికొండ కోటి, అజీమ్, డా. రామ్మూర్తి, సరిత, మురళి, సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్ తరాలకు బాటలు వేసే సీఎంగా రేవంత్ రెడ్డి నిలిచిపోతారు

**- విద్య వైద్యం ఉపాధి అవకాశాలపై దూరదృష్టితో రేవంత్ రెడ్డికి విజన్ ఉంది**

**- సిపిఐ సీనియర్ నాయకులు,మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి**

**చిగురుమామిడి డిసెంబర్ 10 (ప్రజా జ్యోతి):** భవిష్యత్ తరాలకు బాటలు వేసే సీఎంగా రేవంత్ రెడ్డి నిలిచిపోతారని సిపిఐ జాతీయ నేత, ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి తెలిపారు. బుధవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలోని సిపిఐ మండల కార్యాలయంలో సిపిఐ సీనియర్ నాయకులు,మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడి 12సంవత్సరాలు గడుస్తుందని,రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కోసం సిపిఐ మొదటి నుంచి పోరాడుతుందని, సమగ్ర అభివృద్ధి జరగాలంటేరాష్ట్రంలోనివనరులన్నింటినీ ఉపయోగించుకోవాల్సిన అవసరం ఉందని వాటిని ప్రజల కోసం ఉపయోగించాల్సిన అవసరం ఉందని, తెలంగాణలో మొదటి నుంచి భూ సమస్య ఉన్నదని పేర్కొన్నారు.రైజింగ్ తెలంగాణ 2047గ్లోబల్ సమ్మెట్ లో స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని విషయాలను పొందుపరిచారని , జల్ జంగల్ జమీన్ కొమరం భీం ప్రస్తావన చేయడం, భూమి కోసం భుక్తి కోసం విముక్తి కోసం జరిగిన పోరాటంలో ఆ పోరాటంలో వేలాదిమంది అమరత్వం పొందారని ఆయన మాటల్లో చెప్పడం గత పరిపాలకులలో ఏ రాష్ట్ర ముఖ్యమంత్రి కూడా ఇలా మాట్లాడలేదని, సామాజిక అంశాలపై ఆయన లోతుగా అధ్యయనం చేశారని, విద్య వైద్యంపై సంపూర్ణ అవగాహన కలిగి భవిష్యత్ తరాలకు మార్గదర్శకంగా నిలిచేందుకు గ్లోబల్ సమ్మిట్ ఉండాలని ముందు చూపుతో వ్యవహరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని అభినందిస్తున్నామన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు




నిర్వహించకపోవడం మూలంగా కేంద్రం నుండి రావాల్సిన నిధులు విడుదల కాలేదని,దాదాపుగా 4 వేల కోట్ల రూపాయలు కేంద్రం నుండి రావాలని,వాటిని తెప్పించుకోవలసిన అవసరం ఉందని,కొంత ఆలస్యంగా నైనా రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తుందని,ఎన్నికల్లో ప్రజా సమస్యలపై పోరాడుతున్న సిపిఐ బలపర్చిన సర్పంచ్,వార్డు సభ్యులను గెలిపించాల్సిన అవసరం ఉందని,73వ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా స్థానిక సంస్థలకు నిధులు విడుదల చేసి గ్రామసీమల అభివృద్ధి కి కృషి చేయాల్సిన అవసరం ఉందని వెంకటరెడ్డి అన్నారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు అందె స్వామి, జిల్లా కార్యవర్గ సభ్యులు బోయిని అశోక్,గూడెం లక్ష్మి, జిల్లా కౌన్సిల్ సభ్యులు తెరాల సత్యనారాయణ,మండల నాయకులు అనువోజు జనార్ధన్,అల్లేపు జంపయ్య, మహిళా సమాఖ్య నాయకురాలు రాకం అంజవ్వ,కేతవ్వ,సౌందర్య,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# గీతా విద్యాలయం ఇంగ్లీష్ మీడియం హై స్కూల్‌లో ఫుడ్ ఫెస్టివల్

**జగిత్యాల టౌన్, డిసెంబర్ 10,ప్రజాజ్యోతి:** జగిత్యాల పట్టణం వాణినగర్ లోని గీతా విద్యాలయం ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో ఫుడ్ ఫెస్టివల్ డే ను విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఎంతో ఉత్సాహంగా నిర్వహించారు పాఠశాల ప్రాంగణం నిండా వివిధ రకాల వంటకాల స్టాళ్లతో సందడి వాతావరణం సందడి చేసింది. చిన్నారులు నుండి ఉన్నత తరగతి విద్యార్థుల వరకు అందరూ స్వయంగా వంటకాలను తయారు చేసి, సృజనాత్మకంగా అలంకరించి ప్రదర్శించారు. ఈ ఫుడ్ ఫెస్టివల్‌లో సాంప్రదాయ వంటకాలు, ఆరోగ్యకరమైన ఫుడ్ ఐటమ్స్, అలాగే ఫ్యూషన్ రెసిపీలు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థుల చేతులమీదుగా తయారైన దోసెలు, పులిహోర, ఫ్రూట్ సలాడ్, సందర్శకులు రుచి చూస్తూ ప్రశంసలు అందించారు. ప్రిన్సిపల్ శివ కుమార్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో టీం వర్క్ సృజనాత్మకత, బాధ్యతతో పాటు ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను



పెంపొందిస్తాయి అని అన్నారు. ఉపాధ్యాయులు వేడి వేడి వంటకాలతో పిల్లలను ఉత్సాహపరచగా, తల్లిదండ్రులు తమ పిల్లల ప్రతిభను చూసి ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికులకు ఉచిత డెంటల్ చికిత్స అందించాలి

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**



**కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 10( ప్రజాజ్యోతి):** జిల్లాలోని పారిశుద్ధ్య కార్మికులు, మల్టీపర్పస్ వర్కర్లకు ప్రత్యేక దంత వైద్య క్యాంపుల ద్వారా దంత పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచిత వైద్యం అందించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ప్రభుత్వ దంత వైద్యుల బృందాన్ని ఆదేశించారు. కరీంనగర్ కళాభారతిలో కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మున్సిపల్ కార్మికులకు ఏర్పాటుచేసిన ప్రత్యేక దంత వైద్య శిబిరాన్ని మున్సిపల్ కమిషనర్ ప్రపుల్ దేశాయితో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కరీంనగర్ కార్పొరేషన్, జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీల్లోని పారిశుద్ధ్య కార్మికులు, మల్టీ పర్పస్ వర్కర్లకు ప్రత్యేక క్యాంపుల ద్వారా ఉచిత దంత వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. దంత సమస్యలు ఎక్కువగా ఉన్న వారిని వైద్యులు గుర్తించి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో తదుపరి చికిత్స ఉచితంగా అందజేస్తారని తెలిపారు. మున్సిపల్ కార్మికుల ఆరోగ్యం దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. దంత వైద్య బృందంతో మాట్లాడి క్యాంపుల నిర్వహణ, తదుపరి అందజేయాల్సిన వైద్య సేవల గురించి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, ఆర్ఎంఓ నవీనా, ప్రభుత్వ దంత వైద్య అధికారులు రవి ప్రవీణ్ రెడ్డి, రణదీప్, ప్రవీణ్, రాజు, సతీష్ పాల్గొన్నారు.

# భోగంపాడు సర్పంచ్ కి బీజేపీ నేతల ఘన సన్మానం

**జమ్మికుంట,డిసెంబర్10( ప్రజాజ్యోతి ):** ఇల్లందకుంట మండలంలోని



భోగంపాడు సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన ఏలేటి నిర్మల – రఘుపతి లను బీజేపీ నేతలు శాలువా తో ఘనంగా సన్మానించారు.. సర్పంచ్ అభ్యర్థి నిర్మల పై నమ్మకం తో గ్రామ ప్రజలు ఏకగ్రీవం చేయడం పట్ల అభినందించారు... బీజేపీ మాజీ మండల అధ్యక్షుడు సింగిరెడ్డి తిరుపతి రెడ్డి మాట్లాడుతూ... "భారతీయ జనతా పార్టీ విలువలు, అభిప్రాయాలను విశ్వసిస్తూ గ్రామ ప్రజలు ఏకగ్రీవ నిర్ణయం తీసుకోవడం అభినందనీయం. బీజేపీ బలపరిచిన అభ్యర్థి సర్పంచ్‌గా ఎన్నిక కావడం ద్వారా పార్టీపై గ్రామ ప్రజలు ఉంచిన విశ్వాసం స్పష్టమైంది. ఈ విజయం మండలవ్యాప్తంగా మా పార్టీకి మరింత బలాన్నిస్తుంది," అని పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో బీజేపీ ప్రాబల్యం మరింత పెరుగుతుందని అన్నారు.. కేంద్ర ప్రభుత్వ పథకాలను గ్రామాలకు చేరవేసేందుకు పార్టీ శ్రేణులు కృషి చేస్తున్నాయి.. ఈ క్రమంలో భోగంపాడు గ్రామం అభివృద్ధికి అవసరమైన కేంద్ర నిధులను పెద్ద ఎత్తున రప్పించేందుకు కృషి చేస్తాం," అని తెలిపారు. **గ్రామ అభివృద్ధే ప్రథమ లక్ష్యం : ఏలేటి నిర్మల రఘుపతి** :సర్పంచ్‌గా ఏకగ్రీవ ఎన్నిక కు "గ్రామ ప్రజలు మాపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెడతామని హామీ ఇచ్చారు.. కేంద్ర ప్రభుత్వ పథకాలు, బీజేపీ నాయకుల మార్గదర్శకతతో గ్రామ అభివృద్ధిని వేగవంతం చేస్తామని అన్నారు. గ్రామంలో రోడ్లు, నీటి సౌకర్యాలు, డ్రైనేజ్ వ్యవస్థ, సానిటేషన్ వంటి సమస్యలను దశల వారీగా పరిష్కరిస్తాము," అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కుంట రవీందర్ రెడ్డి, జగన్ రెడ్డి, సామ జైపాల్ రెడ్డి, నర్ర భూం రెడ్డి, శీలం రవీందర్ రెడ్డి మహిళలు, యువత, పెద్దలు పెద్ద సంఖ్యలో హాజరై సర్పంచ్‌కు అభినందనలు తెలిపారు.

## ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య



**చొప్పదండి, డిసెంబర్ 10(ప్రజా జ్యోతి):** చొప్పదండికి చెందిన కటకం శరత్ చంద్ర (39) అనే వ్యక్తి బుధవారం ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ నరేష్ రెడ్డి తెలిపారు. కరీంనగర్లో మెడికల్ రిప్రజెంటీటివ్ గా పనిచేస్తున్నాడని, అప్పులు ఎక్కువై, జీవితం మీద విరక్తితో ఈ అఘాయిత్యానికి పాల్పడినట్లు వివరించారు. మృతుడి భార్య కటకం దివ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

## ఎన్నికల నియమావళి అమలే లక్ష్యం

**బుగ్గారం రైతు వేదికలో అభ్యర్థులకు అవగాహన సదస్సు**



**బుగ్గారం, డిసెంబరు 10 (ప్రజాజ్యోతి):**
రానున్న గ్రామ పంచాయతీ ఎన్నికలు స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలన్నదే లక్ష్యంగా బుగ్గారం మండల రైతు వేదికలో ఎన్నికల ప్రవర్తనా నియమావళిపై బుధవారం అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండలంలోని 10 గ్రామాల నుంచి సర్పంచ్, వార్డు సభ్యులుగా పోటీ చేస్తున్న అభ్యర్థులు పెద్ద సంఖ్యలో హాజరై, ఎన్నికల నిబంధనలపై స్పష్టత పొందారు.
అధికారులు తమ ప్రసంగాల్లో ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికల ప్రాముఖ్యతను వివరిస్తూ, ప్రతి అభ్యర్థి ఖర్చుల వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలని సూచించారు. సర్పంచ్ అభ్యర్థి లక్ష యాభై వేలు, వార్డ్ సభ్యులు ముప్పై వేలకు మించరాదు అని ఎన్నికల ఖర్చుల పరిమితిని దాటితే అనర్హత వేటు పడే అవకాశం ఉందని హెచ్చరించారు. డబ్బుల పంపిణీ, మద్యం, వస్తువుల ప్రలోభాలు, భయభ్రాంతులకు గురిచేసే చర్యలు చట్టవిరుద్ధమని స్పష్టం చేశారు. మైక్ సెట్ల వినియోగం, వాహనాలపై ప్రచారం, గోడ రాతలు, ఫ్లెక్సీల ఏర్పాటుకు సంబంధించి ముందస్తు అనుమతులు తప్పనిసరి అని వివరించారు. సోషల్ మీడియా ద్వారా అసత్య ప్రచారాన్ని అరికట్టేందుకు ప్రత్యేక దర్యాప్తు బృందాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని అధికారులు హెచ్చరించారు. అభ్యర్థులు ఎన్నికల నియమాలను గౌరవిస్తూ ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా సహకరించాలని అధికారులు సూచించారు. ప్రజలు సైతం స్వేచ్ఛాయుతంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈసదస్సుకు ఎన్నికల వ్యయ పరిశీలకులు మనోహర్, సహాయ ఎన్నికల పరిశీలకులు శ్రీనివాస్, ఎంపీడీఓ సుమంత్, తహసీల్దార్ భువనేశ్వర్, మండల విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు , ఎంపీవో అఫ్జల్ మియా, పంచాయతీ కార్యదర్శులు, పోటీ చేస్తున్నా అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల్లో భద్రతభావాన్ని నింపేందుకు ఫ్లాగ్ మార్చ్

**ప్రజలందరూ ఎన్నికల నియమావళి అనుసరించాలి**

**జమ్మికుంట పట్టణ సిఐ రామకృష్ణ గౌడ్**

**జమ్మికుంట, డిసెంబర్10 ( ప్రజాజ్యోతి ):**
గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ప్రజలందరూ ఎన్నికల నియమావళిని పాటించాలని సిఐ రామకృష్ణ గౌడ్ సూచించారు. జమ్మికుంట మండలం వావిలాల, విలసాగర్ గ్రామాలలో సిపి, ఏసీపీ ఆదేశాల మేరకు పోలీసులు బుధవారం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. సిఐ రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ... ఎన్నికల నేపథ్యంలో ప్రజల్లో నమ్మకం పెంపొందించడంతో పాటు, శాంతి%-%భద్రతలను కాపాడడానికి, చట్ట వ్యతిరేక చర్యలను అరికట్టడానికి ఫ్లాగ్ మార్చ్ ఉపయోగపడుతుందని అన్నారు. గ్రామాల్లో పోలీసుల రూట్ డామినేషన్, బల ప్రదర్శన ద్వారా ప్రజల్లో భద్రతా భావనను కలిగించడం, అసాంఘిక కార్యక్రమాలకు హెచ్చరిక పంపడం కార్యక్రమం ప్రధాన ఉద్దేశం అని అన్నారు. ప్రజలందరు ఎన్నికల ప్రవర్తన నియమావళిని పాటించాలని, ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా సహకరించాలని, ఎవరైనా గందరగోళం సృష్టించడం,



బెదిరింపులకు పాల్పడడం, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఉల్లంఘించడం లాంటి చర్యలకు పాల్పడితే చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనుమతి లేకుండా ఎలాంటి ర్యాలీలు నిర్వహించరాదన్నారు. ప్రజలు ఎన్నికల నియమాలను పాటించాలని, డబ్బులు, మద్యం, బహుమతుల ద్వారా ఓటర్లను ప్రభావితం చేసే ప్రయత్నాలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజల పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రెడ్డి కన్వెన్షన్ హాల్లో ఘనంగా జరుగుతున్న నవాహినిక మహాభారత ప్రవచన మహా యజ్ఞం




**జగిత్యాల టౌన్, డిసెంబర్ 10, ప్రజాజ్యోతి**
జగిత్యాల పట్టణంలోని కరీంనగర్ రోడ్ లోని రెడ్డి కన్వెన్షన్ హాల్లో జరుగుతున్న నవాహినిక మహాభారత ప్రవచన మహా యజ్ఞం రోజు ఐదవ రోజుకు చేరింది. ఈ మహాభారత ప్రవచన మహా యజ్ఞం భక్తులతో హాలు కిటకిటలాడింది ఈ మహా యజ్ఞం ప్రవచనం శృంగేరి శారదా పీఠం ఆస్థాన పండితులు, ప్రవచన నిధి, సనాతన సవ్యసాచి డాక్టర్ బాచంపల్లి సంతోష్ కుమార్ శాస్త్రి చే అద్భుతంగా సాగిపోతున్నది ఈ ప్రవచన జ్ఞాన యజ్ఞం కు వచ్చే భక్తుల సంఖ్య రోజుకు పెరుగుతున్నది. ఐదవ రోజున జరిగిన మహాభారతంలోని ప్రతి ఘట్టం కండ్లకు కట్టినట్టు వినిపించారు వీరి ప్రవచనాలకు ప్రతి ఒక్కరూ మంత్రం ముగ్దులై విన్నారు ఈ ఐదవ రోజు న శ్రీకృష్ణ జననం ద్రౌపతి స్వయంవరం ఘట్టాలను కళ్లకు కట్టినట్టు చెప్పారు ధర్మం మీద విశ్వాసం కోల్పోవద్దని మనల్ని కాపాడే ధర్మమే అని ఆపదనిచ్చే సంపద శాశ్వతం కాదని మనశ్శాంతిని దూరం చేస్తున్నదని, ధర్మం మీద విశ్వాసం కోల్పోవద్దని మనల్ని కాపాడేది ధర్మమే అని అన్నారు ధర్మాన్ని ఆచరించడం వల్ల ఆయుష్షు పెరుగుతుందని అధర్మ కార్యాల వల్ల ఆయుష్షు క్షీణిస్తుందని పెద్దలను ఆదరించకపోవడం అధర్మంగా ప్రవర్తించడం ఉత్తమ లక్షణం కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమ నిర్వాహకులు చెట్ల చంద్రశేఖర్,శ్రీనివాస్ మార కైలాసం కోటగిరి శ్రవణ్ కుమార్ బోనగిరి రామనారాయణ ముస్సిపట్ల దేవేందర్ సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం పాల్గొన్నారు.

# ఘనంగా మానవ హక్కుల దినోత్సవం



**జగిత్యాల టౌన్,డిసెంబర్ 10, ప్రజాజ్యోతి**
ప్రతి సంవత్సరం డిసెంబర్ 10ను మానవ హక్కుల దినోత్సవంగా ప్రపంచం జరుపుకుంటుంది. రెండో ప్రపంచ యుద్ధానంతరం ప్రపంచంలో శాంతి, సమానత్వం, గౌరవం నెలకొల్పడానికి ఐక్యరాజ్యసమితి 1948లో ప్రకటించిన సార్వత్రిక మానవ హక్కుల హక్కుల ప్రకటనకు గుర్తుగా ఈ దినోత్సవం నిర్వహిస్తారు. అందులో భాగంగా బుధవారం రోజున జగిత్యాల జిల్లా అఖిల భారత మానవ హక్కుల పరిషత్ ఆధ్వర్యంలో జగిత్యాల డబుల్ బెడ్ రూమ్ అర్బన్ కాలనీ లో ప్రపంచ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రజలు మధ్య నిర్వహించారు ఈ సమావేశంలో అధ్యక్షుడు మాట్లాడుతూ మనము సమాజంలో జరుగుతున్న అన్యాయాలు, అసమానతలు, వివక్ష, హింస వంటి విషయాలను ఆలోచించడానికి, వాటిని తొలగించడంలో మన పాత్రను గుర్తించడానికి ఒక అవకాశంగా నిలుస్తుంది. ప్రభుత్వాలు మాత్రమే కాదు, ప్రతి పౌరుడు మానవ హక్కులను పరిరక్షించడంలో బాధ్యతగలవాడే. ఇల్లులోనైనా, స్కూలులోనైనా,కార్యాలయంలోనైనా మన ముందు ఉన్న వ్యక్తి ఒక మనిషిగా గౌరవం పొందేలా వ్యవహరించడం నిజమైన మానవ హక్కుల ఆచరణ అని అన్నారు. ఈ సమావేశంలో కౌన్సిల్ జిల్లా అధ్యక్షుడు గాజుల శ్రీనివాస్ ఉపాధ్యక్షుడు గుడురీ రాజు, సెక్రటరీ టి.ప్రశాంత్ ఉద్యమకారుల రాష్ట్ర సెక్రటరీ గాజుల శ్రీనివాస్ గౌడ్ జిల్లా బీసీ మహిళా సంఘం అధ్యక్షురాలు గంగం జల సమాచార హక్కు చట్టం జిల్లా చైర్మన్ గుర్రాల జమున బల్గూరి శ్రీనివాస్,కుంబోజు బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల లేడీస్ ఎంపోరియం సంఘంసభ్యులవారి
# ఆధ్వర్యంలో కొండగట్టు అగ్ని ప్రమాద బాధితులకు చేయుత



**జగిత్యాల రూరల్, డిసెంబర్ 10, ప్రజాజ్యోతి**
జగిత్యాల లేడీస్ ఎంపోరియం సంఘంసభ్యులవారిఆధ్వర్యంలో బ్రతుకు దెరువు కోసం కొండగట్టుకు వచ్చి చిన్న దుకాణాల్లో బొమ్మలు, గాజులు, పిల్లలకు ఆట వస్తువులు అమ్మి జీవనోపాది పోందుతున్న కుటుంబాలు కొద్ది రోజుల క్రితం జరిగిన అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయి నిరాశ్రులైన వారికి మెము సైతం ఉన్నామంటు జగిత్యాల లేడీస్ ఎంపోరియం సంఘం సభ్యులు, మరియు అనుబంధ హెూల్ సేల్ వ్యాపారస్తులు చేయూత అందజేశారు, లేడీస్ ఎంపోరియం అసోసియేషన్ సంఘం అద్యక్షులు దీటి అజయ్య పటేల్ ఆద్వర్యంలో 8 కుటుంబాలకు మరియు మిగతా 15 కుటుంబాలకు లేడీస్ ఎంపోరియం అసోసియేషన్ జగిత్యాల తరపున వారికి నిత్యవసర వస్తువులు అందజేశారు దాదాపు 8 కుటుంబాలకు ఆ దుప్పట్లు, రగ్గులు, బెడ్ షీట్స్ చెవుల రాజలింగయ్య పటేల్ జ్ఞాపకార్థం వారి కుటుంబ సబ్యులు అందించారు.జగిత్యాల లేడీస్ ఎంపోరియం సంఘం ద్వారా భారత్ క్లాత్ సారి సెంటర్ కటుకం అమర్నాథ్ ఆ కుటుంబాలకు 23 చీరేలు అందజేసారు.ఈ కార్యక్రమంలో లేడీస్ ఎంపోరియం అసోసియేషన్ సంఘం అద్యక్షులు దీటి అజయ్య పటేల్, గౌరవ అద్యక్షులు కొత్తపెల్లి నాగభూషణం, గాజుల మల్లికార్జున్, కోట శ్రీనివాస్, మరియు ఊటూరి శ్రీదర్, నీలి వేణుమాధవ్, కైలాష్ పతి అజీజ్ నూరి, కొక్కుల రమేష్, శ్రీనివాస్ బి శ్రీనివాస్, మల్లన్న, తదితరులు పాల్గొన్నారు.

# "మానవ హక్కుల దినోత్సవం అనేది మనిషి విలువను గుర్తుచేసే రోజు

## ప్రొఫెసర్ డాక్టర్ గంప విజయ్ కుమార్



**జగిత్యాల అర్బన్ , డిసెంబర్10, ప్రజాజ్యోతి**
మానవ హక్కుల హక్కుల ప్రకటనకు గుర్తుగా ప్రతి సంవత్సరం డిసెంబర్ 10ను మానవ హక్కుల దినోత్సవంగా ప్రపంచం జరుపుకుంటుంది. రెండో ప్రపంచ యుద్ధానంతరం ప్రపంచంలో శాంతి, సమానత్వం, గౌరవం నెలకొల్పడానికి ఐక్యరాజ్యసమితి 1948లో ప్రకటించిన సార్వత్రిక మానవ హక్కుల హక్కుల ప్రకటనకు గుర్తుగా ఈ దినోత్సవం నిర్వహిస్తారు. మనిషి ఏ దేశానికి చెందినవాడైనా, ఏ మతం, జాతి, భాష, వర్గానికి చెందినవాడైనా అందరికీ సమానమైన హక్కులు ఉన్నాయని ఈ రోజు మరొకసారి గుర్తు చేస్తుంది అని ప్రొఫెసర్ డాక్టర్ గంప విజయ్ కుమార్ అన్నారు తను మాట్లాడుతూ మానవ హక్కులు అంటే మనిషి పుట్టుకతోనే పొందే ప్రాథమిక హక్కులు జీవన హక్కు, విద్యా హక్కు, వ్యక్త స్వేచ్ఛ, గౌరవంతో జీవించే హక్కు, న్యాయానికి చేరుకునే హక్కు, దోపిడీ నుండి రక్షణ. ఇవి కేవలం చట్టాల విషయమే కాకుండా మనిషి మనిషిపై కనబరిచే గౌరవానికి ప్రతిరూపం.ప్రతి సంవత్సరం ఈ డిసెంబర్ 10 వ తారీకు రోజున నిర్వహించుకుంటాము నేడు మనము సమాజంలో జరుగుతున్న అన్యాయాలు, అసమానతలు, వివక్ష, హింస వంటి విషయాలను ఆలోచించడానికి, వాటిని తొలగించడంలో మన పాత్రను గుర్తించడానికి ఒక అవకాశంగా నిలుస్తుంది. ప్రభుత్వాలు మాత్రమే కాదు, ప్రతి పౌరుడు మానవ హక్కులను పరిరక్షించడంలో బాధ్యతగలవాడే. ఇల్లులోనైనా, స్కూలులోనైనా,కార్యాలయంలోనైనా మన ముందు ఉన్న వ్యక్తి ఒక మనిషిగా గౌరవం పొందేలా వ్యవహరించడం నిజమైన మానవ హక్కుల ఆచరణ అని అన్నారు. మానవ హక్కుల దినోత్సవం మనకు చెబుతున్న సందేశం స్పష్టంగా ఉంటుంది "హక్కులు మనిషిని గౌరవిస్తాయి గౌరవం మనిషిని గొప్పచేస్తుంది." మన సమాజం హక్కులను గౌరవించేలా మారితేనే మన దేశం న్యాయం, శాంతి, సమానత్వం వైపు దృఢంగా ముందుకు సాగుతుంది.

# వ్యాధినిరోధక టీకాల కార్యక్రమాన్ని పరిశీలించిన డిఎం అండ్ హెచ్ ఓ



**వరంగల్ సిటీ, డిసెంబర్ 10(ప్రజాజ్యోతి):**
వరంగల్ జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రాయపర్తి పరిధిలోని ఆయుష్మాన్ ఆరోగ్యం మందిరాలు ఇల్లందు, ఉప్పరపల్లి లలో నిర్వహిస్తున్న వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. సాంబశివరావు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బందికి పలు సూచనలు చేశారు. అప్పుడే పుట్టిన బిడ్డనుండి 16 సంవత్సరాల వయసు వరకు గల బాలబాలికలకు గర్భిణీ స్త్రీలకు అందించవలసిన వ్యాక్సినేషన్ నిర్దేశించిన సమయానుకూలంగా నిర్వహించి వంద శాతం వ్యాక్సిన్ పూర్తి చేయాలని కోరారు. ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలలో ప్రజలకు అందించవలసిన సేవల పైన అవగాహన కల్పించి పరీక్షలు చికిత్సలు చేయాలని అన్నారు. చలికాలంలో చిన్నపిల్లలకు, వృద్ధులకు ఆరోగ్య సమస్యలు ఎక్కువ ఉద్భవించే అవకాశం ఉంటుంది. కాబట్టి వారికి చలి %శ్రీ%కి గురి కాకుండా తగు జాగ్రత్తలు తీసుకొని ఆరోగ్యంగా జీవించాలని తెలిపినారు. ఈ సమయములో చర్మవ్యాధులు వ్యాప్తి చెంది అవకాశం ఎక్కువగా ఉంటుంది కాబట్టి చర్మ సంబంధిత ఏ సమస్యలు ఉన్న ప్రజలు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ద్వారా తగిన చికిత్సలు చేయించుకోవాలని కోరినారు.

# ఎమ్మెల్యే ఆదేశాలు పాటించాలి

## బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల జగన్మోహన్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శాఖమూరి హరిబాబు



**ఖానాపూర్/నవంబర్ 10 (ప్రజా జ్యోతి):**ఖానాపురం మండలం బుధరావుపేట, మంగళ వారి పేట పరిధిలోని బోటి మీది తండా కు చెందిన కాంగ్రెస్ నాయకులను, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల జగన్మోహన్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు శాఖమూరి హరిబాబు ాంగ్రెస్పార్టీనుంచిబహిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బుధరావుపేటకు చెందిన పల్స రమేష్, అనిత, బోటి మీది తండాకు చెందిన భూక్య రాము లను కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నందున ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు పార్టీ నుంచి బహిష్కరించామన్నారు. ఎమ్మెల్యే ఆదేశాలు పాటించని ఎవరినైనా ఉపేక్షించే పరిస్థితి లేదన్నారు. వీరితో కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి సంబంధం లేదని తెలిపారు.

# బాధితులకి ఆర్థిక సహాయం అందజేత

## - ఎల్లవేళలా అండగా ఉంటున్న భరోసా కేంద్రం

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):**
తెలంగాణ ప్రభుత్వం పోలీస్ మహిళా భద్రతా విభాగంలో భాగంగా మహిళలలో ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించేందుకు భరోసా సెంటర్ లను ఏర్పాటు చేశారు.మహిళలు,పిల్లలు వారు ఎదుర్కుంటున్న లైంగిక అత్యాచార హింసలు వంటి వేధింపులకు సహాయాన్ని అందించడమే లక్ష్యంగా పెట్టుకొని బాదితులకు వన్ స్టాప్ సొల్యూషన్ గా పని చేస్తున్నాయి.మహిళలు సమాజంలో ఎదుర్కొంటున్న సమస్యలపై వారికి కౌన్సిలింగ్ నిర్వహించి వారిలో భరోసా కల్పించే దిశగా ములుగు జిల్లాలో ఏర్పాటుచేసిన భరోసా కేంద్రం విజయ వంతంగా పనిచేస్తుంది. సంబంధిత కేసులను త్వరగా, సమర్ధవంతంగా నిర్వహించేలా ఒకే కప్పు కింద వివిధ సేవలను అందించడంతోపాటు మానసిక చికిత్స,కౌన్సిలింగ్, మెడికల్,లీగల్,ప్రాసిక్యూషన్ వంటి సేవలు భరోసా కేంద్రం అందిస్తుంది.ఇటీవల ములుగు పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగినటువంటి వివిధ సంఘటనలలో బాధితులకు భరోసా అసిస్టెంట్ ఫండ్ నుండి జిల్లా ఎస్పి సుధీర్ రామ్ నాథ్ కేకాన్ ఆదేశాలమేరకు భరోసా నోడల్ ఆఫీసర్ ఈ కిశోర్ కుమార్(డిఎస్పి),ఇంచార్జ్ రాజ్యలక్ష్మి ఎస్సై, సెంటర్ కో ఆర్డినేటర్ అనూష,భరోసా సిబ్బంది భాదితులకి ఆర్థిక సహాయం అంధించడం జరిగింది. అలాగే ఆర్థికంగా వెనుకబడిన ఇద్దరు బాధితులపై చదువుల నిమిత్తం అయ్యే ఖర్చులను ఆర్థిక సహాయంగా ఇస్తానని భరోసా నోడల్ ఆఫీసర్ ఈ. కిశోర్ కుమార్(డిఎస్పి) తెలపడం జరిగింది.భరోసా సెంటర్ ఇంచార్జి రాజ్యలక్ష్మి. ఎస్సై మాట్లాడుతూ ములుగు జిల్లాలో భరోసా సిబ్బంది వివిధ అవగాహన సదస్సులు భాదితుల హెూమ్ విసిట్లు నిర్వహిస్తున్నారని తెలిపారు.ం




# భద్రకాళి బండ్ పనులను త్వరగా పూర్తి చేయండి

## - నగర మేయర్ గుండు సుధారాణి

## - కమిషనర్ తో కలిసి బండ్ పై అభివృద్ధి పనుల పరిశీలన

**వరంగల్ సిటీ, డిసెంబర్ 10(ప్రజాజ్యోతి):**
భద్రకాళి బండ్ పై కొనసాగుతున్న అభివృద్ధి పనులను పూర్తి చేయాలని నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. బుధవారం భద్రకాళి బండ్ పై తుది దశకు చేరుకున్న నిర్మిత పనులను కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి పరిశీలించి వేగవంతంగా పూర్తి చేయుటకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ భద్రకాళి బండ్ పై చేపట్టబడి కొనసాగుతున్న అభివృద్ధి పనులు తుది దశకు చేరుకున్నందున వేగవంతంగా పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఈ సత్యనారాయణ, ఈ ఈ లు రవి కుమార్, మాధవి లత, ఏ ఈ సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

